RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే దిన పత్రిక

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 258
బుధవారం, సెప్టెంబర్ 02, 2026, పేజీలు - 4 వెల : 2/-

**మంచిమాట**

తమ సమస్యలను నీతో పంచుకునే వారిని చిన్నచూపు చూడకు... నీకు చెప్పడం వారు అసమర్థులై కాదు, నీమీద నమ్మకంతో.

## గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



**తుర్కపల్లి, సెప్టెంబర్ 01**
తుర్కపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బోరెడ్డి మహిపాల్ రెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోరెడ్డి మహిపాల్ రెడ్డి దంపతులను పట్టు వస్త్రాలు సమర్పించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చాడ భాస్కర్ రెడ్డి, జిల్లా నాయకులు ఎలగల రాజయ్య, దేవరుప్పల ఐలయ్య, భాస్కర్ నాయక్ ,ఎరుకల వెంకటేష్ గౌడ్, సర్పంచులు సోమల వెంకటేశం, భూక్య రాజారాం నాయక్, మోహన్ బాబు నాయక్, మాజీ ఎంపీపీ లు బోరెడ్డి రాంరెడ్డి, బబ్బూరి రవీంద్రనాథ్ గౌడ్, మాజీ సర్పంచ్ సింగం వెంకటేశం, గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పెండెం రవి, నాయకులు బోరెడ్డి రాంరెడ్డి, రామగోని వెంకటేష్ గౌడ్, , బానోతు వీరన్న నాయక్ ,శివరాత్రి జహంగీర్, దొమ్మాట బాబు, ఉప సర్పంచులు పల్లె నరేష్ గౌడ్, నాగాయపల్లి శివరాములు,, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జహంగీర్ ,సీనియర్ గ్రామీణ వైద్యుడు ఆకుల దేవయ్య, నాయకులు చాడ కరుణాకర్ రెడ్డి, ఏసబోయిన రాజయ్య ,నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## అమీన్‌పూర్‌లో ఆగని బుల్డోజర్లు: వరుసగా 5వ రోజూ అక్రమ నిర్మాణాల కూల్చివేత

**-- అనుమతులు లేకుండా కడితే కూల్చివేతలే**
**: టౌన్ ప్లానింగ్ ఏసీపీ ప్రసాద్ హెచ్చరిక**





**అమీన్‌పూర్, సెప్టెంబర్ 01:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ సర్కిల్ 47 పరిధిలో అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ విభాగం ఉక్కుపాదం మోపుతోంది. నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న నిర్మాణాలపై అధికారులు వరుసగా నాలుగో రోజు కూడా తమ కూల్చివేతల డ్రైవ్‌ను ముమ్మరంగా కొనసాగించారు. మొదటి రోజు పటేల్‌గూడ, రెండో రోజు బీరంగూడ, మూడో రోజు బీరంగూడ, నాలుగో రోజు బొల్లారం పరిధిలో కూల్చివేతలు చేపట్టిన అధికారులు.. 5వ రోజైన ఈరోజు కూడా బొల్లారంలోనే తమ చర్యలను కొనసాగించారు. స్థానిక పూరీ జగన్నాథ్ ఆలయ పరిసర ప్రాంతాల్లో దాదాపు 70 గజాల చిన్న స్థలాల్లో ఎలాంటి ముందస్తు పర్మిషన్లు లేకుండా అక్రమంగా నిర్మించిన జీ౦3, జీ౦4 (మూడు, నాలుగు అంతస్తులు) బహుళ అంతస్తుల భవనాలను టౌన్ ప్లానింగ్ అధికారులు భారీ యంత్రాలతో నేలమట్టం చేశారు.

**ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గేది లేదు: ఏసీపీ ప్రసాద్**
ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్ ఏసీపీ ప్రసాద్ మాట్లాడుతూ.. ఎవరెన్ని ఒత్తిళ్లు తెచ్చినా, అక్రమ నిర్మాణాలపై చర్యలు ఆగే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. స్థానిక బిల్డర్లు, ప్రజలు తప్పనిసరిగా హెచ్ఎండీఏ లేదా జిహెచ్ఎంసి నిబంధనల ప్రకారం పూర్తి అనుమతులు పొందిన తర్వాతే నిర్మాణాలు చేపట్టాలని తెల్చిచెప్పారు. అనుమతి లేని అక్రమ నిర్మాణాల్లో ఇళ్లు, ఫ్లాట్లు కొనుగోలు చేసి ప్రజలు ఆర్థికంగా మోసపోవద్దని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని, సర్కిల్ పరిధిలో ఈ ప్రత్యేక కూల్చివేతల డ్రైవ్ మున్ముందూ కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది, జిహెచ్ఎంసి

## మండల కేంద్రంలో ఎస్ ఐ ఆర్ అవగాహన సదస్సు



**నర్వ సెప్టెంబర్ 1**
మండల కేంద్రంలో ఎస్ ఆర్ ఐ (స్పెషల్ ఇంటెన్షవ్ కంటిన్యూ సెవెన్ రెవిషన్ ) అవగాహన సదస్సు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందిఈ సదస్సులో ఎస్ ఐ ఆర్ ప్రక్రియ, ఓటర్ల జాబితా సవరణ, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు పరిరక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందిఈ కార్యక్రమంలో నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ మక్తల్ నియోజకవర్గ ఎస్ ఆర్ ఐ ఇన్‌చార్జులు, జిల్లా నాయకులు నాగన్నగారి శ్రీనివాస్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు శరణప్ప మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ్రా అశోక్ గౌడ్ , అన్ని గ్రామాల బి ఎల్ ఏలు గ్రామ సర్పంచులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.ఓటు హక్కు ప్రతి పౌరుడి హక్కు అర్హులైన ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా కృషి చేయాలని అవగాహన సదస్సు నిర్వహించారు

## జర్నలిస్టులతో కలిసి టీ తాగిన ఎంపీ.



**దౌల్తాబాద్ సెప్టెంబర్ 1**
మెదక్ ఎంపీ మాధవేని రఘునందన్‌రావు పర్యటనలో ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ఓ టీ స్టాల్‌లో టీ తాగుతున్న జర్నలిస్టుల వద్దకు ఎంపీ స్వయంగా వెళ్లారు. వారితో కలిసి టీ తాగుతూ పలు విషయాలపై ముచ్చటించారు. స్థానిక పరిస్థితులు, ప్రజా సమస్యలు, అభివృద్ధి అంశాలపై జర్నలిస్టులతో చర్చించారు.

## మెయిన్ రోడ్లపై ఫుడ్ ట్రక్కుల దందా

- రాత్రయితే చాలు రోడ్లే వ్యాపార అడ్డాలు
- మెయిన్ రోడ్లపై ప్రయాణం వాహనదారులకు నరకయాతన
- మెట్టుగూడ,ఉప్పల్ మార్గంలో ఇష్టారాజ్య పార్కింగ్ ఒక్కో వాహనం నుంచి రూ.10 వేల వరకు వసూళ్లంటూ గుసగుసలు

ట్రాఫిక్ పోలీసుల నిర్లక్ష్యంపై వాహనదారుల ఆగ్రహం

- ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఏదీ.?






**హైదరాబాద్,సెప్టెంబర్,1, మెదక్ టుడే న్యూస్:**
హైదరాబాద్ నగరంలో రాత్రి వేళ రోడ్లపై ఫుడ్ ట్రక్కుల దందా జోరందుకుంటోంది. ప్రధాన రహదారులు, కూడళ్లను వ్యాపార కేంద్రాలుగా మార్చేస్తూ ఫుడ్ ట్రక్కులు ఇష్టారాజ్యంగా నిలిపివేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా మెట్టుగూడ నుంచి ఉప్పల్ చౌరస్తా వరకు రాత్రి సమయాల్లో ఫుడ్ ట్రక్కుల వద్ద అడ్డదిడ్డంగా వాహనాల పార్కింగ్ చేస్తుండటంతో ట్రాఫిక్ రద్దీ మరింత పెరుగుతోందని, ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు ఆరోపిస్తున్నారు. రోడ్డుపైనే వాహనాలను నిలిపి ఆహార విక్రయాలు నిర్వహిస్తుండటంతో ఒకవైపు ట్రాఫిక్ నెమ్మదిస్తుండగా.. మరోవైపు ఫుడ్ ట్రక్కుల వద్దకు వచ్చే వాహనాలతో పరిస్థితి మరింత గందరగోళంగా మారుతోందని స్థానికులు పేర్కొంటున్నారు. నిబంధనలకు విరుద్ధంగా రోడ్డు పక్కన వ్యాపారాలు సాగుతున్నా ట్రాఫిక్ పోలీసులు అసలు పట్టించుకోవడం లేదనే విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి.

**రూ.10 వేల వరకు వసూళ్లంటూ గుసగుసలు**
ఫుడ్ ట్రక్కులకు ప్రధాన రహదారుల వెంట వ్యాపారానికి అనుమతి ఎలా లభిస్తోంది.? వాటి పార్కింగ్‌కు ఎవరు అనుమతిస్తున్నారు.? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఒకవేళ అనుమతులు లేకుంటే అక్రమంగా నిర్వహిస్తే ఎందుకు అధికారులు కఠిన చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఒక్కో వాహనం నుంచి నెలకు రూ.10 వేల వరకు వసూలు చేస్తున్నారనే గుసగుసలు స్థానికంగా వినిపిస్తున్నప్పటికీ ఈ ఆరోపణల పై అధికారులు ఎందుకు స్పందించడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఈ ఆరోపణలపై హైదరాబాద్ కమిషనర్ ఉన్నత అధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉందని వాహనాదారులు కోరుతున్నారు.

**ఉచిత టిఫిన్లా.. నెల మామూళ్లా.?**
ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తూ రోడ్లపై ఫుడ్ ట్రక్కులు జోరుగా నడుస్తున్నా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. ట్రాఫిక్ పోలీసులకు నెల మామూలుతో పాటు ఉచిత టిఫిన్లు అందుతున్నాయా.?' అంటూ కొందరు వాహనదారులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ప్రజల నుండి ట్రాఫిక్ పోలీసుల నిర్లక్ష్యంపై అనేక ఆరోపణలు వస్తుండడంతో పోలీసు శాఖ దీనిపై స్పష్టత ఇవ్వాల్సి ఉంది.

**ఉన్నత అధికారుల ఆదేశాలు బుట్టదాఖలేనా.?**
ట్రాఫిక్ సమస్యలను నియంత్రించేందుకు ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో వాటి అమలు సరిగ్గా కనిపించడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అడిషనల్ ట్రాఫిక్ సీపీ ఆదేశాలు కూడా క్షేత్రస్థాయిలో పట్టించుకోవడం లేదని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.రాత్రి వేళల్లో ప్రధాన రహదారులపై జోరుగా వ్యాపారాలు సాగుతున్నా ఉన్నతాధికారుల పర్యవేక్షణ అసలు లేకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ట్రాఫిక్ నియంత్రణతో పాటు రోడ్ల ఆక్రమణలు, అక్రమ పార్కింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఫుడ్ ట్రక్కుల నిర్వహణకు అనుమతులు, పార్కింగ్ స్థలాలు, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై హైదరాబాద్ కమిషనర్ సమగ్ర తనిఖీలు చేపట్టి, ముఖ్యంగా రాత్రి సమయాలలో విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తున్న సిబ్బంది అధికారులపై తప్పు తేలితే కఠిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

## దోమల నివారణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న సర్పంచ్




**జనగామ/ బచ్చన్నపేట, సెప్టెంబర్ 1 :**
జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామంలో... అడపా దడపా కురిసిన వర్షాల కారణంగా గ్రామంలో దోమలు ఎక్కువగా ఉన్నాయని గ్రహించిన... గ్రామ సర్పంచ్ కోడూరుస్వర్ణలత శివకుమార్ గౌడ్... వెంటనే దోమల నివారణ చర్యలు చేపట్టారు. అందులో భాగంగానే కొన్నే గ్రామంలో సిబ్బందితో వీధులు నిర్వర్తిస్తూ... మొత్తం తిరిగి ఫాగింగ్ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామంలో నీటి నిలువలు ఉండకూడదని... అలాగే ఇంటి చుట్టు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని... దోమల నివారణకు తమ వంతు బాధ్యతగా దోమతెరలు వాడాలని ప్రజలకు పలు సూచనలు చేశారు.

## సనత్‌నగర్ MRPS నూతన కమిటీ ఏర్పాటు

**అధ్యక్షుడిగా అలవాల దివ్యకాంత్ మాదిగ నియామకం**





**సనత్‌నగర్ : సెప్టెంబర్ 1**
పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సనత్‌నగర్ నియోజకవర్గం MSP ఇన్‌చార్జి ఇటుక శ్రీకిషన్ మాదిగ ఆధ్వర్యంలో సనత్‌నగర్ డివిజన్ MRPS నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సనత్‌నగర్ వీ్రూా నూతన కమిటీని ఏర్పాటు చేసి అధ్యక్షుడిగా అలవాల దివ్యకాంత్ మాదిగ (B.Tech)ను నియమించారు.నియోజకవర్గ కో-ఇన్‌చార్జి మంగళారం ప్రసాద్ మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.. భవిష్యత్‌లో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరిగే పోరాటాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. యువత, విద్యార్థులు నాయకత్వ బాధ్యతలు స్వీకరించి జాతి అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో MRPS సీనియర్ నాయకులు పొలిమేర సంతోష్ మాదిగ, వెంకటేష్ మాదిగ, డప్పు రమేష్ మాదిగ, శ్రీనివాస్ మాదిగ, వేణు మాదిగ, అశోక్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి: కాంగ్రెస్ పార్టీ అమీన్‌పూర్ పట్టణ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి



**అమీన్‌పూర్, సెప్టెంబర్ 01:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
ఆపదలో ఉన్న పేద ప్రజలకు భరోసా కల్పించడమే ప్రజా ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని కాంగ్రెస్ పార్టీ అమీన్‌పూర్ పట్టణ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త కాటా శ్రీనివాస్ గౌడ్ మార్గదర్శకత్వంలో, అమీన్‌పూర్ నివాసి శ్రీమతి కడియాల జయమ్మకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి పత్రాన్ని (చెక్కును) ఆయన మంగళవారం లబ్ధిదారురాలికి అందజేశారు. ఈ సందర్భంగా శశిధర్ రెడ్డి మాట్లాడుతూ... అనారోగ్యంతో బాధపడుతూ, ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి సంజీవనిలా ఉపయోగపడుతోందని పేర్కొన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో పార్టీ సమన్వయకర్త కాటా శ్రీనివాస్ గౌడ్ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తున్నారని తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, నియోజకవర్గంలోని అర్హులైన పేద ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కాంగ్రెస్ శ్రేణులు నిరంతరం కృషి చేస్తాయని ఆయన స్పష్టం చేశారు. బాధితులకు ఎలాంటి కష్టం వచ్చినా పార్టీ తరఫున ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘ భవనానికి సొంత నిధులతో బోరు మోటర్ - చేగుంట ఉపసర్పంచ్ మహమ్మద్ రఫీ



**చేగుంట సెప్టెంబర్ 1 మెదక్ టుడే న్యూస్**
చేగుంట మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో ముదిరాజ్ భవనం కమిటీ హాల్ ఆవరణలో మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు, చేగుంట ఉప సర్పంచ్, పేదల పెన్నిధి మహమ్మద్ రఫీ సొంత నిధులతో బోరు వేయించడంతో పాటు మోటర్ ను దింపించారు. మంగళవారం రోజు బోరు మోటర్ ను ప్రారంభించిన అనంతరం మహమ్మద్ రఫీ మాట్లాడుతూ వివిధ గ్రామాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు సొంత నిధులతో అనేక అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముదిరాజ్ సంఘం సభ్యులు కోరిక మేరకు వారికి బోరు మోటర్ వేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బేగంపేట జగదీశ్వర్ ఉప సర్పంచ్ చౌదరి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ నాగభూషణం, ముదిరాజ్ సంఘ సభ్యులు కత్తుల రాజు, మల్లేశం, రాములు గడ్డ చంద్రం, గడీల రాజు ,అక్కల మహేష్ ,మల్లేశం నీల నర్సింలు, వార్డు సభ్యులు,భిక్ష పతి వంశీ ,కుల బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలి



**చేగుంట, సెప్టెంబర్ 1 మెదక్ టుడే న్యూస్**
తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో గతంలో ప్రకటించిన విధంగా నేడు రాష్ట్రవ్యాప్తంగా జిల్లా, మండల కేంద్రాల్లో కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రభుత్వం ఇచ్చిన 59 హామీలలోని ఐదు హామీలను తప్పనిసరిగా నెరవేర్చాలని ఈ సందర్భంగా సంఘ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంటనే కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, నిలిచిపోయిన కరువు భత్యాలను విడుదల చేస్తూ, మంచి అదనపు వేతనంతో వేతన సవరణను వెంటనే ప్రకటించాలని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం నాయకులు డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ బాల్ లక్ష్మి, మండల విద్యాధికారి నీరజ, మండల అభివృద్ధి అధికారి,కార్యాలయ సిబ్బంది విజయ్ శ్రీనివాస్ ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు పెంటా గౌడ్, మనోహర్ రావు, జగన్ లాల్, నరసింహారావు, యాదగిరి, బాలపోచయ్య, నరసింలు, నగేష్, సురేందర్, సిద్దిరాములు, కిషన్, సుధాకర్ రెడ్డి, పాషా, సలీం తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ నోటీసు, విచారణ ప్రక్రియను వేగవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**






**మెదక్,సెప్టెంబర్,1,మెదక్ టుడే న్యూస్:**
మంగళవారం పిల్లి కొట్టాల్లో 12 వార్డులో నిర్వహించిన ఎస్ ఐ ఆర్ నోటీసుల విచారణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ,ఎస్ ఐ ఆర్ నోటీసు,విచారణ ప్రక్రియ లో భాగంగా ఆధారాలు పూర్తి స్థాయిలో తీసుకొని యాప్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు.పిల్లికొట్టిల్ లో 124 నోటీసులకు 91 నోటీస్ లకు విచారణ పూర్తి చేసినట్లు వివరించారు. ఏలాంటి తప్పు ఒప్పులకు తావు లేకుండా పారదర్శకంగా ఎస్ ఐ ఆర్ నోటీసుల విచారణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, మెదక్ తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూ రీసర్వే పూర్తి అయిన గ్రామాల్లో అభ్యంతరాల కోసం అప్పిల్ చేసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**





**మెదక్,సెప్టెంబర్,1,మెదక్ టుడే న్యూస్:**
మెదక్ జిల్లాలో భూ రీసర్వే పూర్తయిన గ్రామాల్లో అభ్యంతరాల కోసం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఆపిల్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.మంగళవారం మెదక్ తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ, జిల్లాలో భూ సర్వే పూర్తయిన ఆరు గ్రామాల్లో భూ సమస్యలపై అభ్యంతరాలు ఉంటే 9(2) యాక్ట్ ద్వారా అప్పీల్ చేసుకుంటే తహసిల్దార్ కార్యాలయంలో డి టి లెవల్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ అధికారుల ద్వారా సమస్యలకు పరిష్కారం అవుతుందని అన్నారు. తహసిల్దార్ కార్యాలయంలో రిసర్వే అప్పీల్ కోసం కౌంటర్లను ఏర్పాటు చేయని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమాదేవి, ఏడి ల్యాండ్ సర్వే కిషన్, తాహసిల్దార్ లక్ష్మణ్ బాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంటల నమోదు పక్కాగా చేపట్టాలి

**-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**





**మెదక్,సెప్టెంబర్,1,మెదక్ టుడే న్యూస్:**
జిల్లాలో రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను క్షేత్రస్థాయిలో పక్కాగా నమోదు చేయాలని సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశించారు.మంగళవారం టేక్మాల్ మండలంలోని ఎల్లుపేట్ గ్రామంలో జరుగుతున్న పంటల నమోదును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను క్షేత్రస్థాయిలో పక్కాగా నమోదు చేయాలని,ప్రతి రైతు సాగు చేస్తున్న పంట, విస్తీర్ణం,సాగు విధానం తదితర వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పంటల నమోదును పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటికే మెదక్ జిల్లాలో 6.9 శాతం పంట నమోదు పూర్తయినట్లు వివరించారు. పంటల నమోదు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. పంటల నమోదు ఆధారంగానే రైతులకు ప్రభుత్వం అందించే వివిధ సంక్షేమ పథకాలు, పంటల కొనుగోలు, తదితర ప్రయోజనాలు అందే అవకాశం ఉన్నందున నమోదు ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని పేర్కొన్నారు. రైతులు తమ పొలాల్లో సాగు చేసిన పంటల వివరాలను సంబంధిత వ్యవసాయ అధికారులకు తెలియజేసి, పంటల నమోదు సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. క్షేత్రస్థాయిలో పంటల నమోదును అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నమోదైన వివరాలు వాస్తవ సాగుకు అనుగుణంగా ఉన్నాయా లేదా అనే అంశాన్ని నిర్ధారించాలని సూచించారు. పంటల నమోదు ప్రక్రియను సెప్టెంబర్ 30 వరకు నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, సమగ్ర వివరాలను సంబంధిత శాఖకు అందజేయా లని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, స్థానిక తహసీల్దార్,తులసి రామ్ ,స్థానిక సర్పంచ్, నరసింహారెడ్డి, ఏ ఈ ఓ సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ క్యాంటీన్‌కు అడుగులు..

**పోలీస్ అసోసియేషన్ విజ్ఞప్తిపై ఎస్పీ సానుకూల స్పందన**






**మెదక్,సెప్టెంబర్,1,మెదక్ టుడే న్యూస్:**
జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది సంక్షేమం దిశగా మెదక్ జిల్లాలో పోలీస్ క్యాంటీన్ ఏర్పాటు చేసేందుకు చర్యలు ప్రారంభమయ్యాయి. ఇటీవల ఎన్నికైన మెదక్ జిల్లా పోలీస్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు జిల్లా అడిషనల్ ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావును కలిసి మెదక్ జిల్లాలో పోలీస్ క్యాంటీన్ ఏర్పాటు చేయాలని అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు విజ్ఞప్తి చేశారు. పోలీసు అధికారులు, సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వారి విజ్ఞప్తిపై ఎస్పీ సానుకూలంగా స్పందించారు. క్యాంటీన్ ఏర్పాటు విషయమై ఉన్నతాధికారులతో సంప్రదించి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. క్యాంటీన్ ఏర్పాటు ప్రక్రియకు సంబంధించిన బాధ్యతలను సీఐ సందీప్‌రెడ్డి, ఆర్ఐ శైలేందర్‌కు అప్పగించారు. జిల్లా పోలీసు సిబ్బందికి అవసరమైన నిత్యావసర వస్తువులు అందుబాటులో ఉండేలా క్యాంటీన్ ఏర్పాటు చేయడం ద్వారా మరింత సౌకర్యం కలగనుందని పోలీస్ అసోసియేషన్ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# అత్యాశ.భయం. తొందరపాటు. సైబర్ నేరగాళ్లకు ఆయుధాలు

**ఒక్క క్లిక్‌తో.జీవితాన్ని మార్చేస్తున్న సైబర్ మోసాలు**
**అప్రమత్తతతోనే సైబర్ నేరాలకు చెక్ :ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్**




మెదక్,సెప్టెంబర్,1,మెదక్ టుడే న్యూస్: చేతిలో సెల్‌ఫోన్ ఉంటే చాలు.ప్రపంచమే అరచేతిలోకి వచ్చినట్టే. బ్యాంకింగ్ నుంచి షాపింగ్ వరకు.నగదు బదిలీల నుంచి ప్రభుత్వ సేవల వరకు అన్నీ క్షణాల్లో జరిగిపోతున్నాయి. అయితే, ఇదే ఆధునిక సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుంటున్నారు.ఒక్క ఫోన్‌కాల్.. ఒక్క లింక్.. ఒక్క ఓటీపీ.జీవితాంతం కష్టపడి సంపాదించిన సొమ్మును క్షణాల్లో ఖాళీ చేసే పరిస్థితులు నెలకొంటున్నాయి. ప్రజలు కాస్త అప్రమత్తంగా వ్యవహరిస్తేనే సైబర్ మోసాలకు అడ్డుకట్ట వేయవచ్చని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ సూచించారు.సైబర్ నేరగాళ్ల ప్రధాన లక్ష్యం మన నమ్మకం, భయం, అత్యాశ, తొందరపాటు అని ఎస్పీ తెలిపారు. బ్యాంకు అధికారులమంటూ ఫోన్ చేసి ఖాతా బ్లాక్ అవుతుందని భయపెట్టడం. పోలీసులమంటూ కేసు నమోదైందని బెదిరించడం.. ఉద్యోగం, లోన్, లాటరీ, భారీ బహుమతుల పేరుతో ఆశ చూపించడం వంటి కొత్తకొత్త పద్ధతులతో ప్రజలను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. కొన్నిసార్లు తెలిసిన వ్యక్తుల ఫొటోలు, పేర్లను సోషల్ మీడియాలో ఉపయోగించి అత్యవసరంగా డబ్బులు పంపాలని కోరుతున్నారని తెలిపారు.భయంతోనో. అత్యాశతోనో. తొందరపాటుతోనో స్పందించిన క్షణమే మోసగాళ్లకు అవకాశం దొరుకుతుందని హెచ్చరించారు.బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం పిన్, ఓటీపీ, యూపీఐ పిన్, పాస్‌వర్డ్‌లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని ఎస్పీ స్పష్టం చేశారు.బ్యాంకులు, పోలీసు శాఖ లేదా ప్రభుత్వ సంస్థలు ఫోన్‌లో ఓటీపీ, పిన్, పాస్‌వర్డ్‌లు అడగవని గుర్తుంచుకోవాలన్నారు. గుర్తుతెలియని లింకులపై క్లిక్ చేయడం, అనుమానాస్పద యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవడం, ఇతరులకు మొబైల్ స్క్రీన్‌ను షేర్ చేయడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు.సైబర్ మోసానికి గురైన తర్వాత భయంతో మౌనంగా ఉండొద్దని ఎస్పీ అన్నారు. డబ్బు పోయిన వెంటనే 1930కు కాల్ చేయాలని,ఆలస్యం చేయకుండా వెంటనే ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. సకాలంలో సమాచారం అందిస్తే మోసపోయిన నగదు తదుపరి ఖాతాలకు బదిలీ కాకుండా నిలిపివేసే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతి నిమిషం ఆలస్యం కూడా బాధితుడి నష్టాన్ని పెంచే అవకాశం ఉందన్నారు.సైబర్ నేరాల నుంచి రక్షణ పోలీసుల బాధ్యత మాత్రమే కాదని.ప్రతి కుటుంబం, ప్రతి మొబైల్ వినియోగదారుడు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.సాంకేతికత మన జీవితాన్ని సులభతరం చేయాలి. సైబర్ నేరగాళ్లకు అవకాశం ఇవ్వకూడదు. క్లిక్ చేసే ముందు ఆలోచించండి.. వివరాలు చెప్పే ముందు ఒక్కసారి ఆగండి. అనుమానం వస్తే వెంటనే అప్రమత్తం అవండి. అవసరమైతే పోలీసులను సంప్రదించండి. ప్రజల అప్రమత్తతే సైబర్ నేరగాళ్లకు అసలైన అడ్డుకట్ట అని ఎస్పీ పేర్కొన్నారు.

# దేవాలయాలకు, నిరుపేదలకు చేగుంట ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీ ఆర్థిక సాయం



చేగుంట, సెప్టెంబర్ 01 మెదక్ టుడే న్యూస్ చేగుంట ఉప సర్పంచ్, మండల ఉప సర్పంచుల సంఘ అధ్యక్షులు, పేదల పెన్నిధి మహమ్మద్ రఫీ సొంత నిధులతో పలు దేవాలయాలకు, నిరుపేదలకు ఆర్థిక సాయం అందించారు.అందులో భాగంగా వెంకటేశ్వర స్వామి దేవాలయానికి ఎనిమిది వేల రూపాయలు, మహంకాళి దేవాలయానికి ఐదు వేల రూపాయలు, వడియారం పెద్దమ్మ గుడి దేవాలయానికి ఐదు వేల రూపాయలు విరాళంగా అందించారు.అలాగే ఇద్దరు నిరుపేద మహిళలకు పొట్టి వాణి భర్త శ్రీనివాస్,జ్ఞాప గాయత్రి భర్త ప్రసాద్, లకు నెలవారీ పింఛను కింద రెండు వేల రూపాయల చొప్పున అందజేస్తున్నారు.

# యూరియా యాప్ తో రైతులకు తిప్పలు - చేగుంటలో రోడ్డుపై బైఠాయించి నిరసన





చేగుంట సెప్టెంబర్ 1 మెదక్ టుడే న్యూస్ చేగుంట,యూరియా కోసం తీసుకొచ్చిన యాప్ విధానంతో రైతులకు తిప్పలు తప్పడం లేదని చేగుంటలో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలోని గాంధీబొమ్మ చౌరస్తా వద్ద మంగళవారం రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు."మాకు చదువు రాదు, మేము యాప్ లో ఎలా బుక్ చేసుకోవాలి? యూరియా యాప్ ను తొలగించాలి" అంటూ రైతులు నినాదాలు చేశారు. రోజుల తరబడి సొసైటీల చుట్టూ తిరుగుతున్నా యూరియా దొరకడం లేదని, ఆన్ లైన్ బుకింగ్ అంటూ కొత్త నిబంధనతో ఇబ్బంది పెడుతున్నారని వాపోయారు. సరైన సమయంలో ఎరువు వేయకపోతే పంటలు ఎండ పోతాయని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులు, హమాలీలు రోడ్డుపై బైఠాయిం చడంతో ప్రధాన రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోయింది.ఈ ధర్నాలో పులబోయిన ముత్యాలు, బక్క మైసయ్య, దుర్గి నరసిం హులు, సంద్రు నర్సింహులు, సోమ వెంకటేష్, పులబోయిన భూపాల్, బక్క నరసింహులు, వశీజరి నరసింహులు, కౌడి నరసింహులు, ఎర్ర యాదగిరి, నయీమ్,రైతులు పాల్గొన్నారు.

# రెడ్డిపల్లిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్


**- 230 మందికి ఉచిత వైద్య పరీక్షలు**



చేగుంట, సెప్టెంబర్ 01 మెదక్ టుడే న్యూస్ లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట ఆధ్వర్యంలో ప్రోగ్రాం నెంబర్ 169 కింద రెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం మెగా ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు.గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మల్లారెడ్డి హాస్పిటల్, సూరారం సౌజన్యంతో నిర్వహించిన ఈ క్యాంప్ లో హాస్పిటల్ వైద్యులు డా. నిఖిల్, డా. ఊహ, మార్కెటింగ్ మేనేజర్ పవన్ ఆధ్వర్యంలో సుమారు 230 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచిత మందులు పంపిణీ చేశారు.లయన్స్ క్లబ్ అధ్యక్షులు రాజనకు రామచంద్రం, డిస్ట్రిక్ట్ హెల్త్ క్యాంప్స్ చైర్మన్ స్వర్గం సిద్దిరాములు పర్యవేక్షణలో ఈ శిబిరం జరిగింది. వైద్యులు ప్రజలకు ఆరోగ్య పరిరక్షణ, ముందస్తు వైద్య పరీక్షల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ ఒంటరి రామిరెడ్డి, సెక్రెటరీ బుర్కా నాగరాజు,ట్రెజరర్ దుర్గం అనిల్ కుమార్,సర్పంచ్ చిన్నశని నరసింహ, వార్డ్ మెంబర్ శ్రీకాంత్, కారోబార్ రాజు పాల్గొన్నారు.

# నియమ నిబంధనలతోనే వినాయక చవితి వేడుకలు

**- డీజేలకు పూర్తి నిషేధం.. ఒక్క స్పీకర్‌కే అనుమతి**
**- మండపాల ఏర్పాటుకు ముందస్తు అనుమతి తప్పనిసరి**
**- పటాన్‌చెరు సీఐ రవీందర్ స్పష్టీకరణ**






పటాన్‌చెరు, సెప్టెంబర్ 01:(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని పటాన్‌చెరు సీఐ రవీందర్ నిర్వాహకులకు పిలుపునిచ్చారు. రామచంద్రాపురం ఏసీపీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం పటాన్‌చెరు లో ముదిరాజ్ సంఘం భవనంలో మండపాల నిర్వాహకులతో శాంతిభద్రతల సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ. పటాన్‌చెరు పరిధిలో గత ఏడాది 495 మండపాలు ఏర్పాటు చేశారని, ఈ ఏడాది కూడా విగ్రహ ప్రతిష్ఠాపన చేసే నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసు శాఖ నుంచి ముందస్తు అనుమతులు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రధాన రహదారుల పై మండపాలు నిర్మించి ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించవద్దని సూచించారు.డీజే రహితంగా ఉత్సవాలు:నవరాత్రుల్లో డీజేలకు ఎలాంటి అనుమతి లేదని సీఐ తేల్చిచెప్పారు. అధిక శబ్దం వెలువరించే ప్యాడ్ బ్యాండ్లు, మిక్సర్ల వాడకాన్ని నిషేధించామని, నిబంధనల ప్రకారం కేవలం ఒక్క స్పీకర్‌తో నడిచే మండపాలకే అనుమతి ఉంటుందని తెలిపారు. పటాన్‌చెరును డీజే రహిత ప్రాంతంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఈ నెల 14వ తేదీ నుంచి నిమజ్జనోత్సవాలు ముగిసేంత వరకు పట్టణంలో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సైలు మహేశ్వర్ రెడ్డి, వినోద్, అభిమాన్ సింగ్, పోలీస్ సిబ్బందితో పాటు వివిధ గ్రామాల ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రెడ్డిపల్లిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హరితహారం - 46 మొక్కలు నాటారు



చేగుంట, సెప్టెంబర్ 01 మెదక్ టుడే న్యూస్ లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట ఆధ్వర్యంలో ప్రోగ్రాం నెంబర్ 167, హరితహారం ప్రోగ్రాం నెంబర్ 7 కింద రెడ్డిపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ఎన్విరాన్మెంట్ డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ ఒంటరి రామిరెడ్డి ఆధ్వర్యంలో 46 మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు రాజనకు రామచంద్రం, డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ స్వర్గం సిద్ధిరాములు, సెక్రెటరీ బుర్కా నాగరాజు,ట్రెజరర్ దుర్గం అనిల్ కుమార్,సర్పంచ్ చిన్నశని నరసింహ, వార్డ్ మెంబర్ శ్రీకాంత్, కారోబార్ రాజు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు షీ టీమ్స్ అవగాహన

## సైబర్ నేరాలు, లోన్ యాప్ మోసాలపై అప్రమత్తతే రక్షణ

మల్కాజిగిరి కమిషనరేట్, క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 1 విద్యార్థులు సైబర్ నేరాలు, మహిళలు--బాలల భద్రతకు సంబంధించిన అంశాలపై అవగాహన కలిగి ఉండాలని షీ టీమ్స్ మేడిపల్లి పోలీసులు సూచించారు. ఘట్‌కేసర్‌లోని కేంద్రీయ విద్యాలయంలో షీ టీమ్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సైబర్ నేరాలు, లోన్ యాప్ మోసాలు, మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాలు, బాలలపై వేధింపులు, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, లింగ సమానత్వం, మంచి స్పర్శ--చెడు స్పర్శ వంటి కీలక అంశాలపై విద్యార్థులకు వివరించారు.

### సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

ఆన్‌లైన్‌లో అపరిచిత వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని, అనుమానాస్పద లింకులు, యాప్‌లను వినియోగించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. లోన్ యాప్‌ల పేరుతో జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు.అలాగే మహిళలు, బాలికల భద్రత కోసం షీ టీమ్స్ అందిస్తున్న సేవలు, జణజుబౌ కౌన్సెలింగ్ కేంద్రాలు, T-Safe యాప్ గురించి వివరించారు. నేరాల నియంత్రణలో జజుం కెమెరాల ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు తమకు ఎదురయ్యే సమస్యలను భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు."అవగాహనతో అప్రమత్తంగా ఉండండి.. సురక్షితంగా ఉండండి" అంటూ షీ టీమ్స్ మేడిపల్లి పోలీసులు విద్యార్థులకు పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ 420 మోసాలపై బీఆర్ఎస్ పోరుబాట

**- నేటి నుంచి 7వ తేదీ వరకు వినూత్న నిరసనలు, 'బాకీ కార్డు' ఉద్యమం**

**- ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతాం: పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**





**పటాన్‌చెరు, సెప్టెంబర్ 01:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

ఎన్నికల ముందు ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ఘోరంగా విఫలమైందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ మోసపూరిత వైఖరిని ప్రజల్లో ఎండగట్టేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 2 నుంచి 7వ తేదీ వరకు పటాన్‌చెరు నియోజకవర్గ వ్యాప్తంగా వినూత్న నిరసన కార్యక్రమాలు, 'బాకీ కార్డు' ఉద్యమం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. మంగళవారం సాయంత్రం పటాన్‌చెరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే జిఎంఆర్ సన్నాహక సమావేశం నిర్వహించి, ఉద్యమ కార్యాచరణను ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు 6 గ్యారెంటీలతో పాటు 420 హామీలు ఇచ్చి 'భరోసా కార్డు' పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందని మండిపడ్డారు. పాలనలో ఒక్క ప్రధాన హామీని కూడా సంపూర్ణంగా నెరవేర్చకపోవడంతో ప్రజలకు సర్కారే బాకీ పడి అప్పుల ప్రభుత్వంగా మారిందని, రేవంత్ సర్కార్ 'సిబిల్ స్కోర్' పడిపోయిందని ఎద్దేవా చేశారు. ప్రజలకు ఇవ్వాల్సిన బాకీలను ఎప్పటిలోగా చెల్లిస్తారో సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన గడువు ప్రకటించాలని డిమాండ్ చేశారు. పోరాట కార్యాచరణ వివరాలు: సెప్టెంబర్ 2: పటాన్‌చెరు మైత్రి మైదానం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ. 'బాకీ కార్డుల' ఆవిష్కరణ, 420 అడుగుల భారీ ఫ్లెక్సీ ప్రదర్శన. అనంతరం గ్రామాలు, వార్డులు, డివిజన్లలో బాకీ కార్డుల పంపిణీ. సెప్టెంబర్ 3: మైత్రి మైదానం వేదికగా ఫీజు రీయింబర్స్‌మెంట్, జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్ అమలు కోరుతూ యువజన ర్యాలీలు. సెప్టెంబర్ 4: కొల్లూరు, తెల్లాపూర్ మున్సిపాలిటీల పరిధిలోని కొల్లూరు డబుల్ బెడ్రూం ఇళ్ల వద్ద ధర్నా. సెప్టెంబర్ 5: గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలో వ్యవసాయ సంక్షోభం, రైతుబీమా అంశాలపై విస్తృత రైతు సదస్సు. సెప్టెంబర్ 6: తాగునీరు, వీధి దీపాలు, బస్తీ దవాఖానాలు, శాంతిభద్రతల పరిరక్షణ కోసం బీహెచ్ఈఎల్ నుంచి ఇస్నాపూర్ చౌరస్తా వరకు ఆటోల ర్యాలీ. అనంతరం ఇస్నాపూర్‌లో మహిళలు, సీనియర్ సిటిజన్లతో ముఖాముఖి సమావేశం. సెప్టెంబర్ 7: మండల, మున్సిపల్ కేంద్రాల్లో జరిగే ప్రజావాణిలో 420 హామీల అమలును డిమాండ్ చేస్తూ వినతి పత్రాల సమర్పణ. ఈ ఆరు రోజుల పోరుబాటలో నియోజకవర్గంలోని అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, యువత, మహిళలు, కార్మికులు, కర్షకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే జిఎంఆర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ కో-ఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయపడిన యాదమ్మకు పరామర్శ.

**- మృతుడి కుటుంబానికి సంతాపం.**

**దౌల్తాబాద్ సెప్టెంబర్ 1**



దౌల్తాబాద్ మండలంలోని గొడుగుపల్లి గ్రామానికి చెందిన కర్రె యాదమ్మ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక నాయకులు ఆసుపత్రికి వెళ్లి యాదమ్మను పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అదేవిధంగా బీఆర్ఎస్ నాయకుడు కేర్ భీమసేన గారి తమ్ముడు ఐదు రోజుల క్రితం మృతి చెందిన విషయం తెలుసుకుని, వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఈ విషాద సమయంలో తమకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ నల్ల ఆంజనేయులు, యూత్ కాంగ్రెస్ నాయకులు బాలశేఖర్ రెడ్డి, మద్దెల మల్లేష్, నల్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి:సర్పంచ్ పంజా స్వామి.

**- గాజులపల్లిలో డ్రైడే.. పరిసరాల పరిశుభ్రతపై అవగాహన.**

**- దోమల నివారణకు డ్రైడే.**



**దౌల్తాబాద్ సెప్టెంబర్ 1**

దౌల్తాబాద్ మండలంలోని గాజులపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇళ్ల పరిసరాలు, వీధులు, నీటి నిల్వ ప్రదేశాలను పరిశీలించి, నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టారు. దోమల వృద్ధికి కారణమయ్యే పరిసరాలను గుర్తించి వాటిని తొలగించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇళ్లలోని నీటి నిల్వలను ఎప్పటికప్పుడు ఖాళీ చేసి పాత్రలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ డ్రైడే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని అవగాహన కల్పించారు. గ్రామ సర్పంచ్ పంజ స్వామి మాట్లాడుతూ.. గ్రామంలో పారిశుధ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. దోమల నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జనగామ మల్లారెడ్డి, పంచాయతీ కార్యదర్శి నరసింహులు, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు, అంగన్వాడీ టీచర్ సరోజన, గ్రామ సిబ్బంది, పాల్గొన్నారు.

# అప్పగించిన పని పూర్తికి ముందుండాలి

**- గీతం విద్యార్థులకు ఉద్బోధించిన నౌకాదళ కమోడోర్లు జితేంద్రన్, బి.ఆర్. రాజు**

**పటాన్‌చెరు, సెప్టెంబర్ 01:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**






నాయకత్వం ప్రాముఖ్యతను వివరిస్తూ, అప్పగించిన పనిని పూర్తిచేయడానికి ఒక నాయకుడు ఎల్లప్పుడూ ముందుండా లని కమోడోర్ ఎం. జితేంద్రన్ వీఎస్ఎం అన్నారు. భారతదేశ స్వదేశీ విమాన వాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన ఆయన, మరో కమోడోర్ బి.ఆర్. రాజుతో కలిసి మంగళవారం హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. 'భారత నావికాదళం: నాయకత్వం, ఇంజనీరింగ్, జీవితకాల అభ్యాసం' అనే అంశంపై వారు ప్రసంగించారు. వెంచర్ డెవలప్ మెంట్ సెల్ (వీడీసీ), ఈ-క్లబ్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జితేంద్రన్ మాట్లాడుతూ, కొచ్చిన్ షిప్ యార్డులో ఒక ప్రతిష్టాత్మకమైన దార్శనికతను వాస్తవ రూపంలోకి మార్చిన తన అద్భుతమైన ప్రయాణాన్ని పంచుకున్నారు. విక్రాంత్ అధికారికంగా సేవలోకి ప్రవేశించడానికి ముందే ఆయన పదవీ విరమణ చేసినప్పటికీ, చైర్మన్ గా తన పదవీ కాలంలో ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అనేక కీలక అంశాలను పర్యవేక్షించారు. ఈ విమాన వాహక నౌకలో దాదాపు ఐదు వేల మంది సిబ్బంది శిక్షణ పొందారని ఆయన వెల్లడించారు. ఒక ఆధునిక విమాన వాహక నౌకను నిర్మించడంలో ఉండే సంక్లిష్టతలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, ఐదు మిలియన్లకు పైగా భాగాలను ఒకచోట చేర్చడంలో ఇమిడి ఉన్న క్లిష్టమైన ఇంజనీరింగ్, సేకరణ, అసెంబ్లీ ప్రక్రియలను కమోడోర్ జితేంద్రన్ విపులంగా తెలియజేశారు. నిర్మాణ ప్రక్రియ సమయంలో అసలు నౌకలోకి ప్రవేశంపై కఠినమైన నియంత్రణలను పాటిస్తూనే, సరఫరాదారులకు డిజైన్లను తెలియజేయడానికి త్రీడి నమూనాలను ఎలా ఉపయోగించారో వివరించారు. విద్యార్థులు, అధ్యాపకుల ప్రశ్నలకు సమాధానమిస్తూ, వర్ధమాన ఇంజనీర్లు క్షుణ్ణమైన విశ్లేషణ, వినూత్న ఆలోచనల ద్వారా ఆచరణాత్మక ఇంజనీరింగ్ పరిష్కారాలను అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టాలని సలహా ఇచ్చారు. అంతే కాకుండా, విద్యార్థులు తమ ఇంజనీరింగ్ సామర్థ్యాలను, సమస్య పరిష్కార నైపుణ్యాలను మెరుగుపరచుకోవడానికి కృత్రిమ మేధస్సు (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్), డేటా సైన్స్ (డీఎస్) వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను సాధనాలుగా స్వీకరించాలన్నారు. కమోడోర్ బి.ఆర్. రాజు, తన విశిష్ట నావికాదళ వృత్తి, 1965 ఇండో-పాకిస్తాన్ యుద్ధ సమయంలోని అనుభవాల నుంచి విలువైన అంతర్దృష్టులను పంచుకున్నారు. సముద్రంలో తన సేవను గుర్తుచేసుకుంటూ, కరాచీ సమీపంలో పాకిస్తాన్ నావికాదళ కదలికలను నిశితంగా గమనిస్తూ దాదాపు 20 రోజుల పాటు నీటి అడుగున గడిపిన సవాలుతో కూడిన అనుభవాన్ని తెలియజేశారు. జలాంతర్గామి కార్యకలాపాల యొక్క కఠినమైన స్వభావాన్ని విడమరచి చెప్పారు. ఎక్కువ కాలం నీటి అడుగున ఉండటానికి అసాధారణమైన ఓర్పు, క్రమశిక్షణ, సంసిద్ధత అవసరమని స్పష్టీకరించారు. నాయకత్వం, ఇంజనీరింగ్ నైపుణ్యం, క్రమశిక్షణ, నిరంతర అభ్యాసానికి నిదర్శనంగా నిలిచిన ఈ ఇద్దరు విశిష్ట నావికాదళ నిపుణుల నుంచి నేరుగా నేర్చుకునేందుకు, ఈ ముఖాముఖి కార్యక్రమం విద్యార్థులు, అధ్యాపకులకు ఒక అరుదైన అవకాశాన్ని కల్పించింది. వారి ప్రశ్నలకు తగిన సమాధానాలు ఇవ్వడంతో, ఈ కార్యక్రమం అత్యంత సమాచార భరితంగా, ఆసక్తికరంగా సాగింది. స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమేష్ వడ్డి, అతిథులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ పి.శ్రీనివాస్, వీడీసీ డిప్యూటీ డైరెక్టర్ ఫక్రుద్దీన్ షేక్, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఇంజనీరింగ్ విద్యను వాస్తవ ప్రపంచ సవాళ్లతో అనుసంధానించుకోవడానికి, అలాగే నాయకత్వం, ఆవిష్కరణ, సాంకేతికత, దేశ నిర్మాణంపై విలువైన దృక్పథాలను పొందడానికి ఈ కార్యక్రమం విద్యార్థులకు ఒక స్ఫూర్తిదాయకమైన వేదికగా నిలిచింది.

# కాంగ్రెస్ టౌన్ యువజన అధ్యక్షుడిగా అఖిల్ మాల...!

**- యువతను సమీకరించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తా..!!**

**జనగామ/ బచ్చన్నపేట, సెప్టెంబర్ 1**



జనగామ జిల్లా బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ టౌన్ యువజన అధ్యక్షుడిగా అఖిల్ మాల నియమితులయ్యారు. పార్టీ అధిష్ఠానం తన పై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అఖిల్ మాల మాట్లాడుతూ... తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని తెలిపారు. పట్టణంలోని యువతను కాంగ్రెస్ పార్టీతో అనుసంధానం చేస్తూ, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. యువత సమస్యలను నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పట్టణంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అఖిల్ మాల పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులకు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. అఖిల్ మాల నియామకం పై కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ... ఆయనకు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ శ్రేయోభిలాషులు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు.

# నర్సాపూర్ ఏరియా ఆసుపత్రిని సందర్శించి వైద్య సేవలపై సమీక్ష

**-డిసిహెచ్ శివదయాల్**

**మెదక్,సెప్టెంబర్,1,మెదక్ టుడే న్యూస్:**



నర్సాపూర్ ఏరియా ఆసుపత్రిని నేడు సందర్శించిన అధికారులు ఆసుపత్రిలో అందిస్తున్న వివిధ వైద్య సేవలు, సౌకర్యాలు మరియు ఆరోగ్య కార్యక్రమాల అమలుపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో మాతృత్వ మరియు చిన్నపిల్లల వైద్య సేవలు,జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, అంటువ్యాధులు కాని వ్యాధుల (ఎన్ సి డి) సేవలు తదితర విభాగాల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా డిసిహెచ్ శివదయాల్ మాట్లాడుతూ,రోగులకు సకాలంలో,నాణ్యమైన వైద్య సేవలు అందేలా అన్ని విభాగాల అధికారులు, వైద్యులు మరియు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు మరియు చిన్నారులకు అందిస్తున్న వైద్య సేవలపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. అవసరమైన పరీక్షలు, చికిత్సలు మరియు ఇతర ఆరోగ్య సేవలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ విభాగాలలో రోగులకు అందుతున్న సేవలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి మర్యాదపూర్వకంగా, బాధ్యతాయుతంగా వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. ఎన్ సి డి సేవల కింద మధుమేహం, అధిక రక్తపోటు వంటి అంటువ్యాధులు కాని వ్యాధుల గుర్తింపు, పరీక్షలు, చికిత్స మరియు ఫాలోఅప్ సేవలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. అలాగే ఆసుపత్రిలో ఆహార నాణ్యత, డైట్ సేవలు మరియు పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించారు. రోగులకు అందించే ఆహారం పరిశుభ్రంగా, పోషక విలువలతో ఉండేలా చూడాలని, ఆసుపత్రి ప్రాంగణం మరియు వార్డులలో ఎల్లప్పుడూ పరిశుభ్రత పాటించాలని ఆదేశించారు. విధులు నిర్వహిస్తున్న సమయంలో అన్ని స్థాయిల ఉద్యోగులు తప్పనిసరిగా గుర్తింపు కార్డులు ( ఐడి కార్డ్స్) ధరించాలని స్పష్టం చేశారు. దీనివల్ల రోగులు, వారి సహాయకులు సిబ్బందిని సులభంగా గుర్తించే అవకాశం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా ఆసుపత్రిలోని అన్ని విభాగాలకు సంబంధించి హెచ్ ఓ డిలు మరియు ఫ్యాకల్టీ వారీగా బాధ్యతలను స్పష్టంగా కేటాయించి, ప్రతి విభాగం పనితీరుపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ప్రతి ఉద్యోగి తనకు కేటాయించిన బాధ్యతలను అంకితభావంతో నిర్వహిస్తూ, ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన, నాణ్యమైన మరియు సకాలంలో వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..